# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం
24.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)







# లీకుల పేరిట డ్రామా

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా
- ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు
- సీఎం రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిట్రిక్స్
- ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం
- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- విచారణ పేరుతో వేధింపులు తప్ప ఇంకేం లేదు

13

పారిశ్రామిక వేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు?

సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా?

న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలి



### సీఎం బావమరిదే కింగ్ పిన్..

ఆధారాలున్నా చర్యలెందుకు లేవు..

రేవంత్‌కు కేటీఆర్ ప్రశ్న

సింగరేణి కుంభకోణంలో సీఎం రేవంత్ బావమరిది కింగ్ పిన్ అని అన్ని ఆధారాలున్నా.. సిట్ ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తాను అడిగిన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని చెప్పారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు.

సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగారు. అడిగిందే అడిగారు. తిప్పితిప్పి అడిగి చిరాకు పెట్టారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. వారి ఫోన్లను ట్యాప్ చేశామనే ప్రచారం నిజమేనా అని సిట్ ను అడిగా. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని ప్రశ్నించా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారు.

## అవసరమైతే మళ్లీ విచారణ : సజ్జనార్



తప్పుడు కథనాలతో సంబంధం లేదు..

మాజీ మంత్రి కేటీ ఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన విషయం తెలిసిందే. ఈ విచారణ అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామ ని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తా మని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తు లు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడిం చారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాల తో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు.

## కేటీఆర్ తీరు హాస్యాస్పదం

మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి: మహేశ్ గౌడ్

13



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## రెండో టీ20లో టీమిండియా జయకేతనం

అర్ధశతకంతో రెచ్చిపోయిన సూర్య, ఇషాన్





పొట్టి ప్రపంచకప్‌లోపే భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 82 నాటౌట్) ఫామ్ అందుకున్నాడు. టీ20ల్లో తానొక సంచలనమని చాటుతూ రాయ్‌పూర్‌లో న్యూజిలాండ్ బౌలర్లకు తన విధ్వంసాన్ని కళ్లకు కట్టాడు. టీమిండియాపై రికార్డు స్కోర్ కొట్టి విజయంపై ధీమాగా ఉన్న కివీస్ ఆశల్ని ఆవిరి చేస్తూ అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. ఇషాన్ కిషన్(76) మెరుపు హాఫ్ సెంచరీతో గట్టి పునాది వేయగా.. సూర్య, శివం దూబే(36 నాటౌట్) జోడీ కవీస్ బౌలర్లపై పిడుగల్లే విరుచుకుపడింది. దూబే భారీ సిక్సర్లతో బెంబేలెత్తించగా.. మిస్టర్ 360 తన క్లాస్ ఆటతో ప్రేక్షకులను ఊర్రూతలూగించాడు. ఫలితంగా వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా.. 2-0తో ఆధిక్యంలో దూసుకెళ్లింది.

14

## నేటి నుంచి షోరూమ్ వద్దే రిజిస్ట్రేషన్

ప్రయోగాత్మక రిజిస్ట్రేషన్ విజయవంతం

వాహనదారుడికి పత్రాలు అందించిన జేటీసీ



**హైదరాబాద్ , జనవరి 23 :** ఇక నుంచి కార్లు, బైక్‌లు కొనుగోలు చేసినవారు వాటి రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. డీలర్ వద్దే వాహనాల రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు చేపట్టిన ప్రయోగాత్మక రిజిస్ట్రేషన్ విజయవంతమవడంతో నేటి నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని ఆర్టీఏ అధికారులు తెలిపారు. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సాఫ్ట్‌వేర్ తయారుచేసి ప్రయోగాత్మకంగా పరీక్షించామని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా 'ఎలివేట్ జెడ్ఎక్స్ ఎంటీ 4' వీలర్‌కు రిజిస్ట్రేషన్ చేసి వాహనదారుకు సర్టిఫికెట్ అందజేసినట్టు చెప్పారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు

**సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**దివ్యాంగులకు ఉపకరణాలు**

**ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: వేములవాడ**

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయశాఖ,స్త్రీ,శిశు,దివ్యాంగుల,వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు,దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.రూ. రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా,సన్న వడ్లకు బోనస్, అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటల కొనుగోలు చేస్తున్నదని వెల్లడించారు.వ్యవసాయ ఆధునీకరణ కోసం సబ్సిడీ పై వివిధ యంత్రాలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు.ఆయా పరికరాలు, సబ్సిడీపై విస్తృత ప్రచారం చేయాలని,ఆయా యంత్రాల కోసం జిల్లాలోని అర్హులైన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్, ల్యాప్ టాప్‌లు,ట్యాబ్,స్మార్ట్ ఫోన్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేస్తున్నదని వివరించారు. దివ్యాంగులకు హక్కుగా అన్ని పథకాలు అందించాలని సూచించారు.వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు యంత్రాలు వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై యంత్రాలు పంపిణీ చేస్తున్నదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆధునీకరణకు పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.వీటిని సద్వినియోగం చేసుకొని,సాగును ఇంకా లాభసాటిగా చేయవచ్చని పేర్కొన్నారు. చాలా ఏండ్ల పాటు ఒకటే పంట సాగు చేస్తే నేల నిస్సారం అవుతుందని తెలిపారు.ప్రకృతి విపత్తు ఏమీ వచ్చినా ఎక్కువగా నష్టపోయేది రైతులేనని స్పష్టం చేశారు. అన్ని కాలాలకు అనుకూలంగా ఉండే..దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటారని తెలిపారు.దివ్యాంగురాలు ఐరా సింఘాల్ యూపీఎస్సీ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పంపిణీ చేసిన, సబ్సిడీ పరికరాలుబ్యాటరీ ఫుట్ మాన్యువల్ ఆపరేటెడ్ (స్ప్రేయర్స్,పవర్ నాప్ సాక్ (స్ప్రేయర్స్,రోటివేటర్స్,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్,డిస్క్ హారో, కల్టివేటర్స్,ఎంబి ప్లవ్,కేజీ వీల్స్,రోటోపడ్లర్స్,బండ్ ఫార్మర్,పవర్ వీడర్,బ్రష్ కట్టర్,పవర్ టెల్లర్,స్ట్రా బ్యాలర్ కలిపి 2368 పరికరాలకు మొత్తం రూ. కోటి 84 లక్షల సబ్సిడీ వచ్చిందని అధికారులు వెల్లడించారు.వీటిలో 75 మంది రైతులు వివిధ పరికరాల కోసం డీడీలు చెల్లించగా,16 మంది రైతులకు పరికరాలు పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.దివ్యాంగులకు స్కూటీ రెట్రోఫిటెడ్ 20,ల్యాప్ టాప్‌లు 3,ట్యాబ్1, స్మార్ట్ ఫోన్ 1 పంపిణీ చేశామని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఆర్ డి ఓ రాధా బాయి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం,జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం,తదితరులు పాల్గొన్నారు.






**వేములవాడ నూతన కమిషనర్‌గా**

## కె సంపత్ కుమార్




**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా కె సంపత్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సంపత్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.మున్సిపల్ అధికారులు,సిబ్బంది నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110
జనోదయ
వాస్తవం
రేవంత్‌కు వేమూరి దప్పు
మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# ఘనంగా నేతాజీ చంద్రబోస్ జయంతి వేడుకలు

**వాస్తవం : వేములవాడ**

భారతదేశ గొప్ప దేశభక్తుడు,స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నేతాజీ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రపంచంలో జయంతి మాత్రమే ఉండి వర్ధంతి లేని ఏకైక నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, నేతాజీ మరణం నేటికి ఒక రహస్యంగా మిగిలిపోయిందని, నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వేచ్ఛను ఇస్తాను అనిన గొప్ప యోధుడు నేతాజీ అని,స్వేచ్ఛ ఎవరికి ఎవరు ఇవ్వబడదు మనమే తీసుకోవాలన్నాడని,ఢిల్లీ చలో,జైహింద్,నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వేచ్ఛను ఇస్తాను అనేవి నేతాజీ నినాదాలని, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి




తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణ పెట్టినవాడు నేతాజీ అని, నేతాజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,విద్యార్థులు పాల్గొన్నారు.వసంత పంచమి సందర్భంగా అంగన్ వాడీ కేంద్రంలో అక్షర భాష్యం కార్యక్రమం నిర్వహించారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

**వేలూరులో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదిన వేడుకలు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

వర్గల్ మండలం వేలూరులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు శ్రీ నూతన గౌడ సంఘం ఎక్స్క్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు సర్పంచ్ ఎల్లమ్మ, ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పాపిరెడ్డి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాల వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ కటక్‌లోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు. అయన భారత దేశం యొక్క గొప్ప స్వాతంత్ర్య సమరయోదుడు సాయుధ పోరాటం ద్వారా అంగ్లేయులను భారతదేశం నుండి తరిమి కొట్టవచ్చునని అయన నమ్మి సిద్ధాంతం ఉన్నా వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కొమురం భీమ్ విద్యా నిలయంకు వితరణ

**సమాజ హితం... వనవాసీ లక్ష్యం**

**నైతికతతో కూడిన విద్య అందిస్తున్నాము**

**దేశానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాము**

**వనవాసీ దక్షణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి**

**చర్ల: వాస్తవం**



మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ తిరుమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని బొగ్గవ రపు శ్రీనివాసరావు – సీత మహాలక్ష్మి దంపతుల కుమారుడు వెంకటచరణ్ జన్మదినం పురస్కరించుకొని చర్లలోని కొమరం భీమ్ విద్యార్థినిలయంకు రూ. 15 వేల విలువ చేసే ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ తో పాటు క్వింటా బియ్యం అందజేశారు. విద్యార్థులకు స్వీట్స్,కా రా,కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న శివరామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డు తూసమాజ హితం కొరకు వనవాసి కళ్యాణ పరిషత్ పనిచే స్తోందని సంస్థ దక్షణ మధ్య క్షేత్ర సంఘటనా కా ర్యదర్శి అన్నారు. కేవలం దేశంలోని గిరిజన విద్యార్థుల కు విద్యాబుద్ధులను నేర్పించేందుకు 1952 సంవత్సరం లో నేటి ఛత్తీస్ ఘఢ్‌లోని జంషెడ్ పూర్‌లో నలుగురు విద్యార్థులతో ప్రా రంభమైన వనవాసి కళ్యాణ పరిషత్ ప్రారంభమయిందన్నా రు. నేడు దేశవ్యాప్తంగా 245 విద్యార్థి నిలయాలను నిర్వహి స్తోందన్నారు. ఈ విద్యార్థి నిలయాల్లో 8 వేల మందికి పైగా విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులలో దేశభక్తి భావన, చదువుతో పాటు సంస్కారం, నియమ పాలన, పెద్దలు చెప్పే మాటలను వినడం, తల్లిదండ్రు లను పట్ల ప్రేమాభిమానాలను కలిగి ఉండేలా వనవాసి కృషి చేస్తోందని పేర్కొన్నారు. వనవాసీలో చదివిన వారు దేశవ్యా ప్తంగా లక్షలాదిమంది పూర్వ విద్యార్థులు ఉన్నా రని ఇందులో అనేకమంది ఉన్నత హోదాలలో స్థిరపడా రని వెల్లడించారు. వీరంతా సంస్కృతి సంప్రదాయాలతో పాటు గిరిజన సంప్రదా యాలను పాటిస్తారని వెల్లడిం చారు. ఇందులో ఎక్కువ భాగం సామాజిక కార్యానికి ఉప ఉపయోగపడేలా తమ వంతు కృ షి చేస్తున్నారని వెల్లడించారు. ఛత్తీస్?ఘడ్ రాజధాని రాయ పూర్ లోని శబరి బాలిక విద్యార్థి నిలయంలో మూడవ తం`గతి నుండి డిగ్రీ వరకు విద్యను అభ్యసించే వారున్నా రన్నా రు. వీరిలో ఎక్కువ మంది ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన వీరంతా నేడు వివిధ హోదాల్లో స్థిరపడి దేశ హితానికి తమ వంతు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు చర్ల లోని విద్యార్థి నిలయానికి అవసరమైన వితరణ అందించిన శ్రీనివాసరావు దంపతులను ఆయన అభి నందించారు. సమాజ కార్యంలో భాగస్వామ్యం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. శ్రీని వాసరావు మాట్లాడు తూ మారుమూల గ్రామాలకు చెందిన ఆదివాసి విద్యా ర్థులకు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అందజే స్తున్న వనవాసికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి జీవితంలో స్థిరపడడం ద్వారా సద్దతో పాటు విద్యార్థి నిలయానికి పేరు ప్రతిష్టలను తీసుకు రావాలని ఆకాం క్షించారు. ఇంతటి చక్కని అవకాశం ఇచ్చిన వనవాసి కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవి ష్యత్తులో కూడా తాను సంస్థకు అండదండగా నిలుసా నని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో వనవాసి ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆ శాలత, జిల్లా కార్యద ర్శి కోరం సూర్యనారాయణ, జిల్లా సం ఘటన కార్యదర్శి కోరెం రామారావు, జిల్లా మహిళా ప్రముఖ్ సోయం నాగమణి, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రామ్ లక్ష్మణ్,సహకోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బావు, ప్ర ఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, సభ్యులు పోలిన రమాదే వి,లవన్ కుమార్ రెడ్డి,నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, శ్రీనివాసరావు సతీమణి సీతా మహాల క్ష్మి,కుమార్తె యశస్విని పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ రాజువర్మ

చర్ల : వాస్తవం



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్క రణ కార్యక్రమంలోచర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మమ రియు సబ్ ఇన్స్పెక్టర్స్,నర్సిరెడ్డి,కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ ,మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కార్మికుల శ్రమతోనే ఉత్పత్తి జరు గుతుందన్నారు వ్యవసాయ కార్మికులు రైతులు వల్లే దేశ ప్రజలందరికీ తినడానికి తిండి దొరుకుతుందని వారి శ్ర మను అందరూ గౌరవించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటిమాట్లాడుతూ వ్యవసాయ కార్మిక హక్కుల కోసం సంఘం పోరాడు తు ందన్నారు,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఈ చట్టంలో గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే 10 %నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ రాష్ట్రంలో పనులు కల్పిస్తూ పేద ప్రజలకు నిరుపేదలకు ఆసరాగా ఉండేవి ఇప్పుడు ప్రధానమంత్రి మోడీ తీసుకొచ్చినటువంటి చ ట్టంలో కేంద్ర ప్రభుత్వం 60 % నిధులు ఇస్తానని 40 % రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని చెబుతుంది ,అంటే పేద ప్రజలకు పనులు దొరకవని ఈ విబి జీ రామ్ జి చట్టంలో అర్థమవుతుంది అంటే కార్పొరేట్ వ్యవస్థకు కాంట్రాక్టర్లకు ఇచ్చి యంత్రాలతో పనిచేసే పరిస్థితి కన బడుతోందిదని దీనివల్ల గ్రామాల్లో ఉన్ననిరుపేదలకు ప్ర జలకు పని దొరకదు అందుకని విబి జి రామ్ జి చట్టా న్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు ఊడుగు ల షారును. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రా మారావు. సిపిఎం పార్టీ మాజీ సెక్రటరీ కారం నరేష్ శ్రీ గణేష్ ఆటో యూనియన్ సెక్రటరీ పామర్ బాలాజీ రై తు సంఘం నాయకులు బి నవీన్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు శ్యామల చం ద్రం. పాల్గొన్నారు

## జయంతే తప్ప వర్ధంతే లేని నాయకుడు సుభాష్ చంద్రబోస్

**భద్రాచలం కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పరిమి సోమశేఖర్**

భద్రాచలం : వాస్తవం



స్వతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయ ంతి సందర్భంగా,భద్రా చలం తాత గుడి సెంటర్లో ని సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) విగ్రహానికి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియే షన్ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పరిమి సోమశేఖర్ మాట్లాడు తూభారతమాత విముక్తి కోసం అనుక్షణం తపించిన ఆయన, సాయుధ పోరాటం ద్వారానే బ్రిటీష్ పాలన అంతమవుతుందని నమ్మిన ధీరుడని కొని యాడారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి,భారతీయ సైన్యాన్ని ఏ కం చేసి స్వతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషిం చిన సుభాష్ చంద్రబోస్‌కు జయంతి తప్ప వర్ధంతి లేదని, ఆయన అమరుడని కొనియాడారు ,

## ప్రభుత్వ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రభుత్వ ప్రా థమిక పాఠశాలలో శుక్రవారం నేతాజి సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మా ళలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడు తూ. ..భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్నిజ్వాలలా వెలి గిన మహానాయకుడని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటి ష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన అసమాన్య వీరుడని, నాకు మీ రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదంతో యువతను ఉద్యమంలోకి నడి పించారని,ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌ జ్)ను స్థాపించి,సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొని స్వాతంత్ర్య సాధనకు సుభాష్ చంద్రబోస్ అహర్నిశలు శ్రమించారని,దేశభక్తి,త్యాగం,ధైర్యం,నాయకత్వం అనే విలువలకు ప్రతీకగా నిలిచిన నేతాజీ, నేటి తరానికి స్ఫూర్తిదాయకుడిగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరె




పు శ్రీనివాస్,నాతరి నాగమణి,చింతల హరిష్మ,మాదవి, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని పాఠశాలల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతి పూజ, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమిని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ ఆధ్వర్యంలో సరస్వతి పూజఅక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేదమంత్రాలతో ఘనంగానిర్వహించారు. మండలంలోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియా పాఠశాలల్లో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి పూజా కార్యక్రమం అనంతరం అక్షర భాష్యం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు ఆధ్వర్యంలో వసంత పంచమి పర్వ దినాన్ని పురస్కరించుకొని శ్రీ సరస్వతి పూజ కార్య



క్రమం అనంతరం అక్షర భాష్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మల్యాల గ్రామంలోని ప్రతిభ విద్యాలయంలో కరస్పాండెంట్ కొడగంటి గంగాధర్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అక్షర భాష్యం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో అక్షర పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి పూజా కార్యక్రమానంతరం అక్షర భాష్యం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ 8,9 వార్డుల్లో అర్బన్ డెవలప్ మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకం ద్వారా రూ.2.60 కోట్లతో 8వ వార్డ్ ఇప్పుళ్లపల్లి చింతల నుంచి రగుడు- వెంకటాపూర్ బైపాస్ రోడ్డు వరకు సీసీ రోడ్డు, 9వ వార్డు తురకకాశి నగర్ నుంచి బైపాస్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ రెడ్డి నాయక్, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నమనేని కీర్తి- కమలాకర్, గపెద్దూర్ మాజీ సర్పంచ్ రాకం రమేష్, వార్డ్ అధ్యక్షులు మంగ ప్రశాంత్, ఎస్సీ సెల్ నాయకులు మంగ కిరణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి, సలెంద్రి వేణు గోపాల్, గుగ్గిల తిరుపతి, సల్లూరు సంతోష్, బదుగు భరత్,సలంద్రి ఎల్లయ్య, నర్ర దేవరాజు, గొడుగు దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసిన వారిని పక్కన పెడితే ఎవరికి నష్టం

**లక్షలు ఖర్చు చేసిన చిట్టిబాబును పార్టీ మరవద్దు**

**ఇదేనా కాంగ్రెస్ పార్టీ నైజం**

**పలువురి విమర్శలు**

వాస్తవం : అందోల్

గత నాలు గైదేళ్లుగా పార్టీకి అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ పతిష్టకు పాటుపడుతూ పార్టీ ఉనికి కోసం లక్షల ఖర్చు చేస్తూ పార్టీ ఏమో చేస్తుందని ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అధిష్టానం మొండి చేయి చూపింది. అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని ఉద్దేశంతో చైర్మన్ పదవి తన కె వస్తుందని భావించిన జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబుకు అధిష్టానం మొండి చేయి చూపుతుంది,ఎలాగో తన 17వ వార్డులో గెలిచి చైర్మన్ రేసులో ఉండాలనుకున్నా ఆయనకి తన 17వ వార్డు ఎస్టీలకు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని జోగిపేట ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వార్డులో ఒకే ఒక ఎస్టి ఇల్లు ఉండడంతో దాన్ని ఎస్టి చేయడం సరి కాదని పలువురు అంటున్నారు,అది పోనీ ఆయన ఎలాగో జోగిపేటలో దమ్మున్న నాయకుడు ఏ వార్డులో అయినా గెలిచే సత్తా ఉంది పక్కనే గల 15వ వార్డులో నుండి గెలుస్తాం అనుకున్నా చైర్మన్ పదవి బి సికి కాకుండా ఉన్నత వర్గానికి కేటాయిస్తమానడం సరి కాదని



ఇది చిట్టి బాబు లాంటి వాళ్ళను పక్కన పెట్టడమే అవుతుందని పలువురు అనుకుంటున్నారు. చిట్టి బాబు అనే నాయకుడు ఇప్పటికీ ఫ్లెక్సీలు యాడ్స్ రూపేనా నెల నెలకు 50000 ఖర్చు చేయడం విడ్డూరం. ఇలా పార్టీ కోసం ఖర్చు పెట్టే నాయకుడు మంత్రి దామోదర్ కు దొరకదని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రలో కేవలం ప్రచారం కోసమే ( ఫ్లెక్సీలు కటౌట్లు టీ షర్ట్లు బైక్ ర్యాలీలు, ఇతర ఖర్చులు ఇలా )30 లక్ష లు ఖర్చు పెట్టుకున్న నాయకున్ని వదిలి ఎవరికో చైర్మన్ పదవి ఇస్తా మనడం సరికాదని ఆందోలు జోగిపేట మున్సిపల్ ప్రజలు అనుకుంటున్నారు. అలాగే నాయకుల బర్త్ డే వేడుకలకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి లక్షల రూపాయలు ఖర్చు చేసిన బాబును పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు .ఏది ఏమైనా పార్టీ కోసం పని చేసే నాయకున్ని వదులుకుంటే పార్టీకి నష్టమని పలువురు పెద్దలు అనుకుంటున్నారు.

**నేతాజీ చంద్రబోస్**

## జయంతి వేడుకల్లో ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.జై హింద్ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలనుస్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలంతా బీజేపీ వైపే

**వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో**

**కాషాయ జెండా ఎగరడం ఖాయం**

**జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

వాస్తవం : వర్ధన్నపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డుల వారీగా విజయభవ సన్నాహక సమావేశం నిర్వహించారు. బీజేపీ వర్ధన్నపేట పట్టణ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు జిల్లా ఎన్నికల ప్రభారి గుజ్జుల సత్యనారాయణ, జిల్లా ఎన్నికల కన్వీనర్ కొండేటి శ్రీధర్, కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, టి.రాజేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వర్ధన్నపేట పట్టణంలో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి వార్డులో బలమైనప్రచార వ్యూహాలు అమలు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.దేశంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయం అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలి, గ్రామాల్లో బీజేపీ చేసిన అభివృద్ధిని చూపించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడ్డ



ప్రతి కార్యకర్తను పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని ప్రతి యువత ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల కో-కన్వీనర్లు మల్లాడి తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి కేశవ రెడ్డి,మండల ఎన్నికల ప్రభారి రాయపురపు కుమార స్వామి, మాజీ జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం,మహిళా నాయకురాలు మంజుల రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గాడిపెల్లి రాజేశ్వర రావు మరియు వార్డుల వారీగా ఎన్నికల ఇంచార్జీలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గట్టు మైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలన

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**
**తోటకూర వజ్రేష్ యాదవ్**
**ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేసిన జిల్లా అధ్యక్షులు**

**మేడిపల్లి : వాస్తవం**



ఘట్ కేసర్ సర్కిల్ పరిధిలో నిర్వహించనున్న గట్టు మైసమ్మ మహా జాతర ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల శుభ్రత, భక్తులకు మౌలిక సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, భద్రత వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రజల విశ్వాసాలతో ముడిపడి ఉన్న జాతరను విజయవంతంగా నిర్వహించడంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక ప్రధాన కరదర్శి వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మచందర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో మూడు బోర్లు వేయించిన పట్లోళ్ల శీను

**వాస్తవం : అందోల్**



అందోల్ జోగిపేట మున్సిపల్ 16వ వార్డులో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ తన వార్డు ప్రజల కోసం ఏకంగా మూడు బోర్లు వేయించాడు. 16వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలనే దృక్పథంతో తన వార్డు ప్రజలు ఎక్కడ కోరి తేఅక్కడ కాలనీ ప్రజల తోనే టెంకాయ కొట్టించి వారు అడిగిన చోటనే బోర్లు వేయించాడు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ, తన వార్డు ప్రజలు నీటి కటకట ఎదుర్కోకూడదని ఉద్దేశంతో ఎలాగో వేసవి కాలంలో నీటి కటకట ఉంటుందని భావించి ఇప్పటినుండే తగు జాగ్రత్త తీసుకుంటున్నామని శ్రీను పేర్కొన్నారు. చిన్నప్పటినుండి వార్డులో ఉంటున్నందున వారి సమస్యలను తెలుసుకుంటున్నామని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

**మల్కాజ్ గిరి మైనార్టీ బాలికల గురుకులంలో**

## 2026-27 ప్రవేశాలకు బ్యానర్ ప్రారంభం

**తెలంగాణ మైనార్టీ గురుకుల మల్కాజ్‌గిరి**
**5 నుంచి 9వ తరగతుల అడ్మిషన్లు మొదలు**



**మేడిపల్లి : వాస్తవం**

గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల మల్కాజ్ గిరి పాఠశాలలో 2026 – 2027 సంవత్సరానికి గాను ఐదు, ఆరు ,ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతులలో ప్రవేశాల కోసం అడ్మిషన్ల బ్యానర్ను పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ అరుంధతి,ఆర్ ఎల్ సి శ్రీనివాస్ రెడ్డి ,ఏఈ జ్యోతిర్మయి,మసీద్ ఇమాములు అమీర్ ఉల్క్ హఖ్,ఇస్మయిల్,మహమ్మద్ సమీ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మైనారిటీ బాలికలు, తల్లిదండ్రులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రభుత్వం పాఠశాలను ప్రభుత్వం ప్రవేటు పాఠశాలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, తల్లిదండ్రులు పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యాకుబ్ సయ్యద్ అస్గర్, మహమ్మద్ రఫీక్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ కుంభమేళా

**పోటెత్తుతున్న అశేష భక్త జనం**
**ఈసారి రెండు కోట్లు దాటనున్నట్లు అంచనా**

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**



తెలంగాణ ప్రజలు భక్తిప్రపత్తులతో నిర్వహించుకునే మేడారం జాతర సమీపించింది.లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు.ఎటు చూసినా గూడారాలు,భక్త జనసందోహంతో మేడారం పరిసరాలు కిటకిట లాడుతున్నాయి. పలుచోట్ల పలువురు శివసత్తులు పూనకాలతో ఊగిపోతున్నారు. తెలంగాణ మహా కుంభమేళాగా కీర్తించబడుతున్న జాతర నిర్వహణకు మిగిలింది నేటితో సరిగ్గా నాలుగు రోజులే. తెలంగాణ రాష్ట్రం తోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు మేడారం జాతరకు తండోపతండాలుగా తరలివచ్చి సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు సమర్పించు కుంటారు. ఎప్పటిలా కాకుండా ఈసారి జాతర పరిస రాలను అందంగా తీర్చిదిద్దారు. జాతరకు రెండు కోట్లకు పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పటిష్టమైన పోలీసు భారీ బందోబస్తు మధ్య జాతర నిర్వహణ సాగనుంది.. గత మేడారం జాతరలా గాకుండా ఈసారి మేడారం పరిసరాలు కలర్ ఫుల్ గా కనిపిం చనున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులు మంజూరు కూడా చేసింది. దూర తీరాల నుంచి వచ్చే భక్తులకు ఎక్కడ కూడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా,నష్టం వాటిల్లకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.దీనితో అధికార యంత్రాంగం యుద్ధప్రా తిపదికన అభివృద్ధి పనులు ముమ్మరం చేశారు.

**భక్తులతో జంపన్న వాగు కిటకిట**

జాతరను చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చిన భక్తులతో జంపన్న వాగు కిటకిటలాడుతోంది. స్నానాల చరించగ వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పతిష్టవంతమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతరం అమ్మవార్లను నిమిషాల్లో దర్శించుకునే సౌకర్యం కూడా కల్పించారు.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

అమ్మల దర్శనం పూర్తయిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈసారి క్యూలైన్ల నిర్మాణం వినూత్నంగా చేపడుతున్నారు. పది నుంచి ఇరవై నిమిషాల వ్యవధిలోనే దర్శనం జరిగే విధంగా క్యూలైన్ల నిర్మాణం చేపట్టారు.

**టీటీడీ తరహాలో**

ఇంత వరకు జాతర గద్దెల ప్రాంగణానికి కుడి, ఎడమ, వెనక వైపు క్యూలైన్లు ఉండేవి. కాగా ఈసారి కుడి వైపు న్న వరుసలను తొలగించి స్మృతివనం నిర్మిస్తున్నారు. ఎడమ వైపు ఉన్న వాటిని తొలగించారు. మొత్తం ఐదు వరుసలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ లైన్లలో ప్రవేశించిన భక్తులు సమారు 750 మీటర్లు నడిచి,గద్దె ప్రాంగణానికి చేరుకుంటారు. మధ్య వరుసను పోలీసులు, వాలంటీర్ల కోసం వినియోగిస్తారు. దానికి కుడి వైపు ఉన్న రెండు, ఎడమ వైపు ఉన్న రెండు వరుసల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు. వీటిపై నీడ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో షెడ్లు నిర్మిస్తున్నారు. లైన్లలో వేచి ఉండే భక్తులు ఒత్తిడికి గురి కాకుండా ఉండేందుకు ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. గతంలో భక్తులు ఒక వరుస నుంచి మరో వరుసలోకి వెళ్లేందుకు ఇనుప బొంగుల మధ్య కొంత స్థలం ఉండేది.ఈసారి అటువంటి అవకాశం లేకుండా ఏర్పాట్లు చేశారు.

**వీఐపీల కోసం ప్రత్యేకంగా**

దేశంలోని వివిధ రాష్ట్రాలు,ప్రాంతాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో పాటు ఆయారాష్ట్రాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు దేవతలను దర్శించుకొనేందుకు మహా జాతరకు వస్తుంటారు. వీరందరికీ వీఐపీ దర్శనం అందేలా చేయడం అధికారులకు సవాల్ గా మారుతోంది. గతంలో వీఐపీల కోసం ప్రత్యేకంగా ఒక వరుస ఉండటంతో పైరవీల కారణంగా తొలగించారు.ఈసారి మాత్రం మాస్టర్ ప్లాన్లో భాగంగా ప్రత్యేకంగా వీఐపీ వరుసను పక్కాగా ఏర్పాటు చేస్తున్నారు.

### విద్యార్థులకు విద్య సామాజిక ఎదుగుదలకు

# తల్లిదండ్రుల సమావేశం ఎంతో అవసరం

వాస్తవం : దౌల్తాబాద్ :

విద్యార్థుల విద్య సామాజిక ఎదుగుదలకు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం సానుకూల అంశమని కళాశాల ప్రిన్సిపల్ మధు శ్రీవాత్సవ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు రావడం విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దామని, వ్యక్తిగత శ్రద్ధలు చూపిస్తూ, అకాడమిక్ పరంగా సందేహాలను ఎప్పటికప్పుడే అభివృద్ధి చేస్తూ, పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం తమ కళాశాలకు అందించిన మౌలిక సదుపాయాల గురించి అదే విధంగా ఇటీవల కాలంలో ఇంటర్మీడియట్ నాలుగు డిజిటల్ ఛానల్ ను డిజిటల్ విద్య కోసం ఇతర పోటీ పరీక్షలకు సంబంధం చేయడం జరిగింద



న్నారు. విద్యార్థిని విద్యార్థులు అంకితభావంతో క్రమశిక్షణతో సలహాలు సందేహాలను నివృత్తి చేసుకుంటూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ రమేష్, ఉపసర్పంచ్ బాలకృష్ణ, కళాశాల అధ్యాపకులు రాజు, సుధాకర్, లక్ష్మీనారాయణ, మంగ్త నాయక్, శ్రీనివాస్ శ్రీనివాన్ రెడ్డి, భాగ్యమ్మ, రమ్య, నాగేశ్వరరావు, పవన్‌కుమార్, సత్యనారాయణ, గంగారం, భాను, నరసవ్వ, మయూరి తదితరులు పాల్గొన్నారు.

### పాదపూజతో ముగియనున్న

## సాంద్రానంద బ్రహ్మోత్సవాలు



వాస్తవం : కొమురవెల్లి

కొమురవెల్లి మండలం మర్రి ముత్యాల గ్రామంలోగత మూడు రోజుల నుండి శ్రీశ్రీశ్రీ సాంద్రానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కోలాహలంగా జరుగుతున్నాయి. సాంద్రానంద స్వామి భక్తులు హైదరాబాద్ సిద్దిపేట గురుజకుంట మర్రి ముత్యాల నుండి చెప్పులు లేకుండా పాదయాత్ర చేసుకుంటూ స్వామివారిని దర్శించుకున్నారు. ఈరోజు చుట్టుపక్కల గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి పాద పూజను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని పురోహితులు దత్తాత్రేయ శర్మ మరియు గ్రామంలోని మహిళలు యువకులు పుర ప్రముఖులు అందరు కలిసి విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రతపై అందరూ బాధ్యతగా వ్యవహరించాలి

**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత**

**రామగుండం పోలీస్ కమిషనర్ సీపీ అంబర్ కిషోర్ ఝా**

**రోడ్డు భద్రతే లక్ష్యంగా ఎన్టీపీసీ టౌన్ షిప్‌లో**

**"అరైవ్--అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన టౌన్?షిప్ ఆవరణలో, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి ఉత్తర్వులతో, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్--అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్టీపీసీ ఉద్యోగులు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు, గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు మరియు వాటి దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, ఎన్టీపీసీ అధికారులు కలిసి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం "అరైవ్--అలైవ్" వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీసులు ఎంత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా, ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. మనం నిబంధనలు పాటించినప్పటికీ, ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశముందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్ సేఫ్టీ పాటించేలా చర్యలు తీసుకుంటామని, వాటిని ఉల్లంఘించిన వారి వివరాలను పోలీసులకు తెలియజేస్తామని తెలిపారు. ఇది బాధ్యతగల పౌరుడిగా తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ "నేను తప్పు చేయను, ఎదుటివారిని తప్పు చేయనివ్వను" అనే భావనతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ఒక్కరి ప్రాణం ఎంత విలువైనదో గుర్తించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి దేశం, రాష్ట్ర అభివృద్ధికి ఏదో ఒక రూపంలో సహకరిస్తాడని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీలు రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రాణాల రక్షణ లక్ష్యంగా ప్రారంభించిన "అరైవ్--అలైవ్" కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణం, కాలనీ వరకు ప్రజల్లో అవగాహన కల్పించేలా కొనసాగుతుందని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు





కోల్పోయిన వారి కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన, కుటుంబాలపై పడుతున్న ప్రభావం గురించి ప్రజలకు వివరించి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సి హెచ్ శ్రీనివాస్, రామగుండం సర్కిల్ సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

వాస్తవం : వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి వాక్‌థాన్-రన్ ఫర్ రోడ్ సేఫ్టీ పోస్టర్స్ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శుక్రవారం ఆవిష్కరించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం 7:00 గంటలకు చెక్కపల్లి చౌరస్తా నుండి బలానగర్ కోర్టు గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్న 2 కె రన్‌లో ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పిలుపునిచ్చారు.




ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ వేంకటేశ్వర్లు, ఆర ఐ రమేష్, సురేష్, ట్రాఫిక్ ఎస సముద్రాల రాజు, తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### టా.ప్రా.హుజురాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో

# డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



శంకరపట్నం: వాస్తవం

హుజురాబాద్ ఏటీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా.(ప్రా) హుజురాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో టా.(ప్రా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏటీవో తోట సోనియా,ఎస్టీఓ పత్యం శివరామకృష్ణ చేతుల మీదుగా డైరీ,క్యాలెండర్ను ఆవిష్కరించారు.కార్యక్రమానికి టా.(ప్రా హుజురాబాద్ శాఖ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టా.(ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించిన హుజురాబాద్ యూనిట్?ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు,నిరసనలు,రిలే నిరాహార దీక్షల రూపంలో నిరంతర పోరాటం చేస్తూ టా.(ప్రా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.మార్చి 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో జాప్యం జరుగుతుండటంతో పెన్షనర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షనర్లకు సంబంధించిన అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనియెడలటా.(ప్రా రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టా.(ప్రా హుజురాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, ఉపాధ్యక్షులు తాటిపాముల కనుకయ్య, గౌరిశెట్టి సాంబయ్య, బొంగోని వెంకటయ్య,బీసీ జేఏసీ నాయకులు సందేల వెంకన్న,ఇప్పకాయల సాగర్,పల్లె సతీష్ గౌడ్,మహమ్మద్ ఖలీల్ హుస్సేన్,సురేష్,టా.(ప్రా బాధ్యులు దొంత హరికిషన్,చొల్లేటి మల్లారెడ్డి,పెద్దపేట రమేష్,గూడూరిస్వామి రెడ్డి,గాజర్ల బుచ్చి రాజం,తౌటం సంపత్ కుమార్, పి.సత్యనారాయణ,చాడ సమ్మిరెడ్డి,కే.రాజిరెడ్డి,మంతెన సుదర్శన్,కందుల ఆది రెడ్డి,లింగయ్య,గరవేన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల గురువుల సమన్వయంతోనే విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు




వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో"తల్లిదండ్రుల గురువుల ఆత్మీయ సమ్మేళనం.ఈసమావేశంలో కళాశాల ఇంచార్జీ క్యాతం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సిసి.టివి పర్యవేక్షణలో ఉచిత మెరుగైన విద్య అందిస్తుందనీ ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా జె.ఈ.,నీట్,ఎప్ సెట్,క్లాట్ మొదలగు పోటి పరీక్షలకు ప్రత్యేక తరగతులునిర్వహించబడుతు న్నాయనీ,చదువులో వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, విద్యార్థుల హాజరుకై ముఖగుర్తింపు హాజరు వేయబడుతుందనీ అన్నారు.సీనియర్ ఉపన్యాసకులు వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ విద్యార్థులపైన కుటుంబంలో తల్లిదండ్రులు, సమాజం, విద్యాలయంలో గురువుల ప్రభావం అత్యంతంగా ఉంటుందనీ ఇంటిదగ్గర తల్లిదండ్రులు విద్యార్థులు చదువు దంకోసం శ్రద్ధ పెట్టాలి అనీ, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు బిటెక్, ఫార్మసీలో ఉచిత విద్యఅందించబడు తుంది అన్నారు. త్వరలోనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో డిజిటల్ బోర్డులద్వారా విద్యనంది స్తుందని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.పూర్వ విద్యార్థి ఎ.ఎస్.ఐ శంకర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువడం నా అదృష్టంగా భావిస్తున్నాను,విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదివి ఉన్నతస్థాయికి ఎదుగాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్,టెలీమానస్,ఆంటీడ్రగ్, మెడిటేషన్,యోగా,స్ట్రెస్ మేనేజ్మెంట్ మొదలగు కార్యక్రమాలు ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తల్లిదండ్రులు తమ సలహా సూచనలు అందించారు.కళాశాలలో చదివి ఉన్నతస్థాయిలో స్థిరపడిన జి. శంకర్, కె. ప్రదీప్,బి.బుగ్గ రాములు,బి.ప్రశాంత్ పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, గజ్జెల గంగాధర్, జ్యాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య అగోలం గౌతమి, వి.ఒ. మమత ,బోధనేతర సిబ్బంది వి. విమల్ కుమార్, షాహినా సుల్తానా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద 129 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మరించుకుంటూ దేశం కోసమే జీవించి,దేశం కోసమే సర్వస్వాన్ని త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డడు.భారత జాతీయ సైన్యాన్ని స్థాపించి ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగిలా ప్రేలి వారికి వెన్నులోవణుకు పుట్టించిన స్వాతంత్ర్య గండర గండడూ"మీరు నాకు రక్తాన్నివ్వండి,నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తా"నని నినదించిన స్వాతంత్ర్య గాండీవజననం తప్ప మరణం లేని చైతన్య కెరటంకేవలం శాంతి ద్వారా స్వాతంత్ర్యాన్ని పొందలేమని, జీవితాంతం భారత స్వాతంత్ర్యం కొరకు పోరాడి,ఆజాద్ హింద్ ఫౌజ్ ఆర్మీని భారతదేశానికి తయారుచేసి బ్రిటిషర్ల వెన్నులో వణుకు పుట్టించిన భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని స్మరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు,నరగుల గంగస్వామి,నాయకులు చిలుముల హనుమయ చారి, బొంబోతుల ప్రశాంత్ ,బద్దం తిరుమ ల్ రెడ్డి,కంసుంబ లింగరావ్,ఏగుమంటి శ్రీనివాస్ రెడ్డి,రాంరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి,నాయిని బాపురెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గడికొప్పుల జీవన్,బందెల వెంకటేష్,పల్లి ప్రశాంత్ ,అది రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు శ్రీమంతం



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో రెండవ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సామూహిక గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాలిగామ గ్రామసర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ హాజర య్యారు.గుడిసె శ్యామల,చింతకింది జ్యోతి కి శ్రీమంతం అనంతరం ఆరు నెలలు నిండిన ఎక్క శ్రేయాన్ పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గర్భిణీలకు బాలింతలకు తల్లులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు శాంతం రాదా,కాశమైన నంసవ్వ,వివో లీడర్ సులోచన,అంగన్వాడి టీచర్ సునీత, ఆయమ్మ ఐలమ్మ,గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని 4వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వసంత పంచమి (సరస్వతీ జయంతి) సందర్భంగా, సరస్వతీ దేవి ఆశీస్సులతో చిన్నారులకు విద్యారంభం లేదా సామూహిక అక్షరాభ్యాసం చేయడం అత్యంత శుభప్రదంగా భావిస్తారు.ఈ రోజున జ్ఞానదాయినిని పూజించి,3-5 సంవత్సరాల పిల్లలతో పలకపై బలపంతో దిద్దించడం వల్ల విద్యాబుద్ధులు,ఏకాగ్రత,జ్ఞాపకశక్తి పెరుగుతాయని,ఇది చదువుకు శుభారంభమని పండితులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద ఉపసర్పంచ్ అనపర్తి నరేష్ వార్డు సభ్యుడు గుంటపల్లి నారాయణ ఐకేపీ సిబ్బంది సువర్ణ విద్యార్థి విద్యార్థులు తల్లులు, చిన్నారులు అంగన్వాడీ టీచర్లు సంధ్య. అనిత. మంజుల.జ్యోతి పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం



వాస్తవం : మోత్కూర్

భాగంగాబిజెపి జాతీయ ఓబీసీ మోర్చా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ మరియు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఈరోజు మోత్కూరు నుండితిరుమలగిరి వెళుతూ స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వారికి భారతీయ జనతా పార్టీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి స్వాగతం తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా పోచం సోమయ్య ఎడ్ల రాము పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ మరాటి విజయలక్ష్మి ప్రధాన కార్యదర్శి జినకల దశరథ చేకూరి మల్లేష్ బద్ద మహేందర్ రెడ్డి వంగాల శ్రీనివాస్ బీసు మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకేట్‌లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనుల ప్రారంభం

మోర్తాడ్ : వాస్తవం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ గృహాల' పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది.నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని సుంకేట్ గ్రామంలో శుక్రవారం ఐదుగురు లబ్ధిదారులు తమ గృహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఉత్సాహంగా ప్రారంభోత్సవంగ్రామా నికి చెందిన లబ్ధిదారులు మలావత్ సుజాత, చిత్రకళ రమ, ఎదురుగట్ల లక్ష్మి, మలావత్ రవి,జంగిటి సరిత. తమ ఇళ్ల నిర్మాణానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ముగ్గు పోశారు.గత కొంత కాలంగా గూడు లేక ఇబ్బం దులు పడుతున్న తమకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథ కం ద్వారా అండగా నిలవడం పట్ల వారు హర్షం వ్య క్తం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడు తూ..నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయించడంలో చొరవ చూపిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలియజేశారు.నియోజకవర్గ అభి వృద్ధికి,పేదల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషి అభి నందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదా రు లను అభినందించారు.ఈ కార్యక్రమంలోనూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌మాక్లూర్ వనజ (సర్పా గౌడ్) కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎం.సి.గంగాధర్.సుం కేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు మలావత్ వినో ద్ నాయక్ కాంగ్రెస్ఇందిరమ్మ కమిటీ చైర్మన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలుసొంతిం టి నిర్మాణం ప్రారంభమైన వేళ లబ్ధిదారుల కుటుంబా ల్లో పండుగ వాతావరణం నెలకొంది.ప్రభుత్వం అంది స్తున్న ఈ ఆర్థిక సాయంతో నాణ్యమైన ఇళ్లను నిర్మించు కుంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మచ్చలేని నాయకుడి మీద నిందలేస్తే ఖబడ్దార్



వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భం గా ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి,రామ్మూర్తి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు మచ్చలేని నాయకుడు.వర్ధన్న పేట నియోజకవర్గంలో మూడు పర్యాయాలు, పాలకు ర్తిలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఒక పర్యాయం ఎంపీగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాడు.గతంలో టిడిపిలో ప్రభుత్వ విప్పుగా,టిఆర్ఎస్ ప్రభుత్వంలో పం చాయతీరాజ్ మంత్రిగా సేవలందించి రాష్ట్రాన్ని దేశం లోనే ముందు వరుసలో ఉంచి ఎన్నో అవార్డులు సాధిం చిన వ్యక్తి దయాకర్ రావు అన్న అంటే నేనున్నా అం టూ నిరంతరం ప్రజల మధ్యలో ప్రజల కొరకు పాటు పడే వ్యక్తి మా దయన్న వర్ధన్నపేట,పాలకుర్తి నియోజక వర్గాలను అభివృద్ధిలో ముందుంచిన నాయకుడు మా దయన్న అని అన్నారు.నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి మా దయన్న కనీస అర్హత లేని వ్యక్తులు మీరు దయన్న ను విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. 70 సం,,రాల వయస్సు కలిగిన ఇప్పటికీ పాలకుర్తి, వర్ధన్నపేటలో నిరంతరంగా తిరుగుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వ్యక్తి మా దయన్న.అలాంటి వ్యక్తి జోలికొ స్తే వర్ధన్నపేటలో కార్యకర్తలు కాదు ప్రజలే మీకు బుద్ధి చెప్తుతారన్నారు. ఇప్పటికైనా మచ్చలేని నాయకుని పైన బురద చల్లడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో మార్గం బిక్షపతి,అన్నమనేని అప్పారావు, గుజ్జా.గోపాలరావు, తుమ్మల.యాకయ్య,సిల్వర్ కుమార్ స్వామి,బుక్య.భిక్ష పతి,కొండేటి శ్రీనివాస్,పూజారి.రఘు, మర్త.సారంగపా ణి,కంజర్ల.రవీందర్,వేణుగోపాల్ రావు,పిట్టల.రాజు,భూ క్య రామన్న,భానోతుశ్రీను,జన్ను.రాములు, కొండేటి.సు ధాకర్,కంజార్ల.మహేష్,పులి.సత్యనారాయణ,ఎండి.అజీ మ్,సిల్వర్.రాజు,వేరేష్ మో,,వారు పాల్గొన్నారు.

# కొక్కెరకుంట అంగన్వాడీలో అక్షరాభ్యాసం

వాస్తవం : రామడుగు



వసంత పంచమిని పురస్కరించుకొని కొక్కరకుంట అం గన్వాడి సెంటర్ 2 కేంద్రంలో శుక్రవారం పలు కార్యక్ర మాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాడీ శారద, ఉపసర్పంచ్ వేముండ్ల కుమార్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఆహ్వానిం చడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు అక్షర అభ్యాసంతో పాటుగా యూనిఫాంల పంపిణీ, పలకల పంపిణీ,చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,కారోబార్, వార్డు సభ్యులు, ఏ ఎన్ ఏమ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం చేయించిన

# సర్పంచ్ పల్లె ప్రతిమ



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతి రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పిల్లలకు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అక్ష రాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎం.ఈశ్వరి,ఉపాధ్యాయుడు బి.సతీష్,ఇన్స్ట్ర క్టర్ బి.రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



వాస్తవం : మోత్కూర్

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని అనాజిపురం,జాతీయ ఓటర్ దినోత్సవం (ఎన్విడి) సం దర్భంగా అనాజిపురం ప్రాథమిక పాఠశాలలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని బిఎల్వో, వీఆర్? ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సర్పంచ్ బీసీ వెంకన్న, ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బీసీ వెంకన్న మాట్లా డుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓ టు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. చిన్న తనంలోనే విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతపై అవగా హన కల్పించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్లాసిక్ ధాబాపై యువకుల దాడి

# 15 లక్షల రూపాయల నష్టం



వాస్తవం : మనోహరాబాద్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న క్లాసిక్ దాబాపై గురువారం రాత్రి కొంత మంది యువకులు దాడి చేసి 15 లక్షల విలువ గల వస్తువులను ధ్వంసం చేసినట్లు దాబా యజమానులు తెలిపారు.ఈ సందర్భంగా దాబా యజమాని మాట్లా డుతూ చాయ్ సర్వ్ చేయలేదని గొడవను మొదలు పెట్టి వ్యక్తిగతంగా వేరే ఉద్దేశంతో పూర్తి స్పృహలో ఉండి,ఉద్దేశపూర్వకంగా గొడవకు పాల్పడి సుమారు 15 లక్షల ఆస్తి నష్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గత 20 ఏళ్లగా వ్యాపారం చేస్తున్నామ ని,ఇంతవరకు ఇలాంటి దాడి జరగడం ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభా ష్ గౌడ్ తెలిపారు.

## తెలుజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మియాపూర్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్



వాస్తవం : శేర్లింగంపల్లి(ప్రతినిధి)

తెలుగుజ్యోతి పత్రిక క్యాలెండర్‌ను మియాపూర్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. నిజాన్ని నిర్భయంగా ప్రతి వార్తను నిత్యం ప్రతి ఒక్కరూ వచ్చిన న్యూస్ను చదివితేనే తనకెంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు.పత్రికలు భవిష్యత్తులో నూతన విధానాలను కళ్లకు కట్టినట్లు తెలియజేస్తుండడం మీడియా పని అని తెలిపారు.పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత ముందు తరానికి ఉపయోగ పడేలా మీకు ప్రమోషన్ వచ్చేలా వార్తలను ప్రచురింప చేసి పాఠకుల మన్ననలను పొందాలన్నారు. కార్యక్రమంలో మియాపూర్ మహిళా విభాగపు ఎస్సైలు మౌనిక,వసంతలు ఉన్నారు.అనంతరం మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ద్వారా ఆవిష్కరింప చేయడం జరిగింది.ఈ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పత్రిక మేనేజింగ్ అండ్ చైర్మన్ దువ్వల శేఖర్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ సూర్యం మారుతికుమార్,వాస్తవం పత్రిక విలేఖరి బాబుగౌడ్,కుత్బుల్లాపూర్ విలేఖరి ఎండి అహమ్మద్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆధార్‌తో దేశభద్రతకు పెనుముప్పు



### జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ సభను విజయవంతం చేయాలి : వై శ్రీధర్

వాస్తవం : రాజేంద్రనగర్

బంగ్లాదేశ్ నుండి రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులు అక్రమంగా మనదేశంలో ఆధార్ కార్డులు ఓటర్ ఐడి కార్డులను సంపాదించి ప్రభుత్వ పథకాల దుర్వినియోగంతోపాటు దేశ భద్రతకు పెనుముప్పుగా తయారయ్యారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ ఆరోపించారు. శుక్రవారం జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ విజయవంతం చేయాలని కోరుతూ అడికే జనార్ధన్ అధ్యక్షతన మైలార్దేవ్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం అక్రమ చొరబాటుదారులకు నిలయంగా మారిందన్నారు.ఈ కారణంతో భవిష్యత్తులో తీవ్రమైన భద్రతా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. బంగ్లాదేశీయులు, రోహింగ్యాల అక్రమ వలసలతో జనాభా సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా సామాజిక శాంతి, జాతీయ భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు. రక్షణ శాఖలో కీలకమైన డిఆర్డిఎల్, ఆర్ సి ఐ వంటి కీలక సంస్థల చుట్టుపక్కల అక్రమంగా కాలనీలు విస్తరిస్తున్నాయని సూచించారు. భవిష్యత్తుకు ఇది చాలా ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు.ఈ క్రమంలోనే అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే ధర్మ రక్షణ సభ జరగనుందని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలన్నారు. ఈనెల 24న బాలాపూర్‌లో జరిగే ధర్మ రక్షణ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ ఆందోళన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జోగి రవి,ధర్మ రక్షణ సభ మైలార్దేవపల్లి కన్వీనర్ బొమ్మరాజు, నరసింహ,వెంకటరమణ గుప్తా,సంతోష్ గౌడ్, మన్మోహన్ రెడ్డి,నర్సిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,స్థానిక బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

### పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్,బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

వాస్తవం,పెద్దపల్లి ఆర్ సీ:



పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి,పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్ ఇల్లందుల కృష్ణమూర్తి -రజిని వారితో పాటు కొత్తపల్లి శ్రీనివాస్ -చంద్రకళ, అవునూరి రవికుమార్, వెలిశాల నవీన్,అవునూరి శ్రీకాంత్,10వ వార్డుకి చెందిన బీజేపీ పార్టీ నాయకులు అక్కపెల్లి సుజాత -క్రాంతి,ముప్పిడి సమ్మయ్య, మెరుగు రవి,దూస సుధాకర్,మాడిశెట్టి రాము,ముప్పిడి సతీష్,ముప్పిడి సంపత్,ముప్పిడి చందు,మాడిశెట్టి ఉపేందర్, దూస శాంతి కుమార్,రేగుల రాజేష్,దాసరి శ్యాంసుందర్, ముప్పిడి లింగస్వామి,ముప్పిడి రాజ్, కుమార్,ముప్పిడి హరి ప్రసాద్,ముప్పిడి రోహిణి,5వ వార్డుకి చెందిన బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోదాటి వెంకటేశ్వర రావు,కాంపల్లి కొమురయ్య,కాంపల్లి సందీప్ రాజు,కాంపల్లి అనిల్,ముప్పిడి భారతి,ముప్పిడి సమ్మయ్యతో పాటు 100 మంది వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న టీడీపీ జెండా గద్దె సమీపంలో శుక్రవారం అడహాక్ కమిటీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడుమోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సమాచార-ఐటీ శాఖ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బైరి తిరుపతి, కోమ ల్ రెడ్డి,కదిరె కొమురయ్య,దసరాపు సాగర్, రాములు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లో

## అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

### జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్

శంకరపట్నం : వాస్తవం



కరీంనగర్ జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీకి బలమైన ఉనికిని చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.శుక్రవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన,మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీల్లో అభ్యర్థులను బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.టికెట్ల కోసం పార్టీ నాయకులు,ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుల సేకరణపై ఇప్పటికే జిల్లా స్థాయి నేతలకు ఆ దేశాలు జారీ చేసినట్లు చెప్పారు. దరఖాస్తులకు మూడు రోజుల గడువు ఇచ్చామని,ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పూర్తి వివరాలను 9440004101 నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. అందిన దరఖాసులను పరిశీలించిన అనంతరం అభ్యర్థులను అధికారికంగా ప్రకటిస్తామని కృష్ణ యాదవ్ తెలిపారు.




# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు



చర్ల : వాస్తవం

మండల పరిధిలోని జంగాలపల్లి అంగన్వాడీ కేంద్రంలో వసంత పంచమిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో వేద పండితుల సమక్షంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంతకు ముందు సరస్వతీదేవి చిత్రపటానికి పాఠశాలలు వేసి పూజలు చేశారు.అదేవిధంగా,పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా సిడిపిఓ చైతన్య మాట్లాడుతూ ఆధ్యాత్మికత,నైతిక విలువలతో కూడిన విద్యను,విలువలను అందిస్తున్నాయన్నారు.చదువు కంటే విద్యార్థులకు సంస్కారం ఎంతో ముఖ్యమన్నారు. దేశభక్తి, దైవభక్తి అలవర్చుకుంటే,పిల్లలు విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారన్నారు.అందరితో కలిసి సామూహిక అక్షరభ్యాసం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ సూపర్ వైజర్ స్వరూప,అంగన్వాడీ ఉపాధ్యాయులు,పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యా సంస్థల్లో ఘనంగా సరస్వతి పూజ,అక్షరాభ్యాసం



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణములో గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవి పూజ నిర్వహించారు.విద్య,జ్ఞానం,కళలకు అధిష్టాన దేవత అయిన సరస్వతి దేవి ఆశీస్సులు విద్యార్థులపై ఉండాలనే ఆకాంక్షతో ఈ పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ పూజా కార్యక్రమాన్ని ప్రవీణ్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,అల్లెంకి శ్రీనివాస్,రజినీదేవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.ప్రైమరీ యూకేజీ విద్యార్థులు ,ఉత్సాహంతో భక్తి నృత్యాలు ప్రదర్శించగా, 8వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ శాస్త్రీయ నృత్యం ప్రేక్షకుల ప్రశంసలను పొందింది.ఈ ప్రత్యేక సందర్భంగా సరస్వతి మాత గుడిలో పూజారి చేత తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం విశేషంగా నిలిచింది.పిల్లల విద్యా జీవితానికి ఇది ఒక శుభారంభంగా భావిస్తూ,పూజారి చేత అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వసంత పంచమి వేడుకలు విద్యతో పాటు సంస్కృతి,సంప్రదాయాలకు పాఠశాల ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేశాయి. కార్యక్రమం చివరలో సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించారు.

# చైన్ స్నాచింగ్ ఘటనల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్



వాస్తవం : రామగిరి

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగింది అని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి తెలిపారు. వివరల్లోకి వెళితే ఏ1 కొమ్మె ప్రణయ్ తండ్రి పేరు నాని, 30సం.లు,కులం:వడ్డెర జె.డి నగర్ గ్రామం,పాలకుర్తి మండలం- బైక్ మెకానిక్ ఏ 2.షేక్ సఫీయుద్దీన్ తండ్రి పేరు షమీయుద్దీన్,30సం.లు కులం:ముస్లిం జె.డి నగర్,పాలకుర్తి మండలం-టెంట్ హౌస్ అండ్ డెకరేషన్. ఇద్దరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కలిసి చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్టు విచారణలో ఒప్పుకున్నారు.తేది 03-01-2025 న కమాన్ పూర్,రామగిరి మండలాల్లో తిరుగుతూ వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు పుస్తెల తాళ్లు తెంపుకునేందుకు ప్రణాళిక రూపొందించారు.తేది 04-01-2025 తెల్లవారుజామున లద్నాపూర్ గ్రామం ఓసిపి 2 రోడ్డుపక్కన రేకుల షెడ్డులో నిద్రిస్తున్న వృద్ధురాలు పై దాడి చేసి బంగారు పుస్తెల తాడును బలవంతంగా తెంపుకుని పరారయ్యారు.ఆ బంగారాన్ని ప్రణయ్ ఇంట్లో దాచారు.తరువాత తేది 11-10-2025 న సెంటినరీ కాలనీ, వీరాంజనేయ స్వామి గుడి సమీపంలో బైక్ పై వెళ్తున్న మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును తెంపుకుని గోదావరిఖని వైపు పారిపోయారు.ఆ బంగారాన్ని షేక్ సఫీయుద్దీన్ ఇంట్లో దాచారు.మళ్లీ తేది 08-01-2026 న నెంబర్ లేని బజాజ్ పల్సర్ బైక్ పై బేగంపేట గ్రామంలో మరో వృద్ధురాలి మెడలోని బంగారు నాన్ పట్టిని తెంపేందుకు ప్రయత్నించగా ప్రజలు రావడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు.శుక్రవారం ఇద్దరూ కలిసి చోరీ చేసిన బంగారాన్ని మహారాష్ట్రలో అమ్మేందుకు కాళేశ్వరం వైపు వెళ్తుండగా సెంటినరీ కాలనీ వద్ద రామగిరి పోలీసులు పట్టుకున్నారు.నిందితుల వద్ద నుంచి రెండు బంగారు పుస్తెల తాడు,21.30 గ్రామ్స్,20.45 గ్రామ్స్,బజాజ్ డిస్కవర్ బైక్,టి ఎస్22 బి 0662 బజాజ్ పల్సర్,రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు అని డీసీపీ తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగిరి ఎస్.ఐ లు టి.శ్రీనివాస్,దివ్య, ముత్తారం ఎస్.ఐ రవి కుమార్,సిబ్బంది జి.ఓదెలు,బి.రాజ్ కుమార్,డి.రమేష్ లను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,గోదావరిఖని ఏసీపి మడత రమేష్,మంథని సీఐ రాజు గౌడ్ అభినందించారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190




# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



వాస్తవం : దౌల్తాబాద్

ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. దౌల్తాబాద్ కేజీబీవీ లో విద్యార్థినిలకు మండల విద్యాధికారి కనకరాజు తో కలిసి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని,ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం ద్వారా మంచి పాలనకు మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల రోజున ఓటు వేయాలని అన్నారు ఓటుతోనే ప్రజల అభిప్రాయం ప్రతిబింబిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి



వాస్తవం : దౌల్తాబాద్

రాజ్యాంగం మనకు కనిపించిన గొప్ప అవకాశం ఓటు హక్కు అని,ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని గాజులపల్లి సర్పంచ్ పంజ స్వామి అన్నారు.జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాజులపల్లి సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బ్రిటిష్ కాలంలో కొందరికి ఓటు హక్కు ఉండేదని, మహిళలకు ఓటు హక్కు లేదని కానీ దేశానికి స్వతంత్రం వచ్చాక సమాజంలో ఉన్న వర్గాలకు రాజ్యాంగంలో సమానంగా ఓటు హక్కు కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, అంగన్వాడి టీచర్ సరోజన, వార్డు సభ్యులు కుమార్, పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అరబిందో కాకతీయ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

"వసంతపంచమి"పర్వదినాన పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని శ్రీ ఆరోబిందో కాకతీయ పాఠశాలలో చిన్నారులకు"అక్షరాభ్యస "కార్యక్రమం శాస్త్రోక్తంగా బ్రాహ్మనోత్తముల సమక్షంలో పాఠశాలలో కొలువైయున్న"సరస్వతిమాత" కరుణాకటాక్షలతో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కరుణాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందనిజ్ఞాన స్వరూపిణి అయిన శ్రీ సరస్వతి మాత ఆశీస్సులు మా యొక్క చిన్నారుల పైన ఉండాలని పండితులు చే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్. వి రమణారావు,డైరెక్టర్ మణి,హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి సమావేశం

**వాస్తవం : రామగిరి**

రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ప్రతినిధులతో శుక్రవారం జి.యం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-2 ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ లో ప్రాజెక్ట్ ఆఫీస్,ప్రాజెక్ట్ ఇంజినీర్ ఆఫీస్,మేనేజర్ ఆఫీస్, విశ్రాంతి గది ఒకేచోట నిర్మించడం,ఓసిపి-2 ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ కు నూతన గ్రేడర్లను కొనుగోలు చేయడం,ఆర్.జి.త్రీ, ఏ.పి.ఏ ఏరియాలలో స్క్రాప్ యార్డు లను ఏర్పాటు చేసి త్వరితగతిన టెండర్లు పిలిచి స్క్రాప్ ను డిస్పోజల్ చేయడం,ఓసిపి -1 సైట్ ఆఫీస్ నుండి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు గల రోడ్ ను మరమ్మత్తు చేయడం,ఓసిపి 1 సైలో నుండి ప్రాజెక్ట్ ఆఫీస్ వరకు రోడ్డును వెడల్పు చేసి డివైడర్లు ఏర్పాటు చేయడం,ఉపరితల గనులలో ఓవర్మెన్,ఫోర్ మెన్,క్యాటగిరి టెక్నీషియన్ ఖాళీలను భర్తీ చేయడం,సి-2,టి-2 క్వార్టర్ల వెనకాల గల మురుగు కాలువలు పునర్నిర్మాణం చేయడం, సెంటినరీ కాలనీలోని జోన్ -1, 2, 3 లలో పార్కు లను ఏర్పాటు చేయడం,ఆర్.జి-3,ఎపిఎ ఏరియాల లోని అన్ని విభాగాలలో పర్సనల్ ఫైల్స్, రికార్డులు భద్రపరచడం కోసం లాకర్లను ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా నందు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం,లాంటి పది అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ



పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్,డి.తిరుపతి రావు, విజయ రాఘవ,ఏరియా ఇంజనీర్ వి.వి.సుధాకర్ రెడ్డి,ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్,బండి సత్యనారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్,జె.రాజశేఖర్,ఐఇడి డిజియం బి.టి.మురళీ కృష్ణ,సివిల్ డిజియం బి.రాజేంద్రకుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,అధికారులు రవిచరణ్,సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మరిమడ్ల ఉపసర్పంచ్,వార్డు సభ్యులు

**వాస్తవం : కోనరావుపేట**



కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష ఆధ్వర్యంలో శుక్రవారం మరిమడ్ల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు భాస్కర్, రాజేందర్, రమేష్, బిఎస్పీ శంకర్,గోవర్ధన్,సతీష్‌లతో పాటు 20 మంది ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ అక్కెనపల్లి శేఖర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని, మరిమడ్ల గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారం తుసుకొని నిధులు అడుగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము బాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరెంట్స్ మేగా ఘన వేడుకలు**



**వాస్తవం : చందుర్తి**

ప్రతి విద్యార్థి పట్టుదలతో శ్రద్ధతో చదువుకొని ఉన్న స్థాయికి ఎదగాలని చందుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం పేరెంట్స్ మేగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వపరంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలాంటి సమస్యలుంటే పరిష్కరిస్తారని సర్పంచ్ పులి సత్యం గౌడ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ. ప్రతి ఇంటర్ విద్యార్థి భక్తి శ్రద్ధతో పట్టుదలతో చదువుకొని ఉన్నత ఉత్తీర్ణత సాధించుకోవాలని,కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు అండగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠా సభ్యుల అరెస్ట్

**రిమాండ్‌కు తరలింపు**

**(40 ) గొర్రెలు స్వాధీనం**

**ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో నిందుతులపై పలు కేసులు**

**పరారీలో కొందరు**

**వాస్తవం : చందుర్తి**



అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠా సభ్యులను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు ప్రకటించారు.సిఐ జి వెంకటేశ్వర్లు ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి.... జిల్లాలోని గంభీరావుపేట గ్రామానికి చెందిన బుర్రబోయిన కుంటయ్య, లంబ తిరుపతి, ఎక్కలదేవి పర్వతాలు అనే వారియెక్క గొర్రెలను మర్రిగడ్డ గ్రామా శివార్లలో మంద పెట్టుకొనగా,ఈ నెల 11న రాత్రి సమయంలో ఎవ్వరో గుర్తుతెలియని దొంగలు వారి మందాల నుండి 20 గొర్రెలను దొంగిలించినారని చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటారు.ఈ దర్యాప్తులో భాగంగా చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్, పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు, నమ్మదగిన సమాచారం ఆధారంగా నిందితులైన కోట పోచయ్య, గోల్లేని కుమార్ అనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గత కొన్ని రోజుల నుండి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గొర్రెల మా యొక్క కారు, ట్రాలీ ఆటోలో దొంగతనం చేస్తున్నామని తెలుపగా,ఈ నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి (40) గొర్రెలను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్‌కి తరలించడం జరిగిందని, మిగతా నిందితులు పరారిలో ఉన్నారని తెలిపారు.తొమ్మిదిమంది నిందితులపై తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గొర్రెల దొంగతనం కేసులో నిందితులుగా ఉన్నారని, ఆ కేసులు ప్రస్తుతం కోర్ట్‌లో నడుస్తున్నాయని,చాకచక్యంగా వ్యవహరించి కేసు ఛేదనలో కృషి చేసిన ఎస్ఐ జిల్లెల్ల రమేష్, కానిస్టేబుళ్లు రవి, ప్రమోద్, మనోహర్‌లను సిఐ జి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.



**ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రులు, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు.**

# లీకుల పేరిట డ్రామా



### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం
### సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా
### ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు
### సీఎం రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్
### ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం
### లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
### విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా

**హైదరాబాద్, జనవరి23:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికా రులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీ ఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.

**వారి దోపిడీపై సిట్ వేయరా..**

పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రులు, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

**అవసరమైతే మళ్లీ విచారణ : సజ్జనార్**

**తప్పుడు కథనాలతో సంబంధం లేదు..**



మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన విషయం తెలిసిందే. ఈ విచారణ అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

**సీఎం బావమరిదే కింగ్ పిన్..**

**ఆధారాలున్నా చర్యలెందుకు లేవు..**

**రేవంత్‌కు కేటీఆర్ ప్రశ్న**

సింగరేణి కుంభకోణంలో సీఎం రేవంత్ బావమరిది కింగ్ పిన్ అని అన్ని ఆధారాలున్నా.. సిట్ ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తాను అడిగిన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని చెప్పారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. కుంభకోణంపై ప్రశ్నించారు. “రెండేళ్ల అసమర్థ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే కాలక్షేప కథాచిత్రాలు నడుపుతున్నారు. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను అడిగాను. సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగారు. అడిగిందే అడిగారు. తిప్పితిప్పి అడిగి చిరాకు పెట్టారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. వారి ఫోన్లను ట్యాప్ చేశామనే ప్రచారం నిజమేనా అని సిట్‌ను అడిగా. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని ప్రశ్నించా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్ప లేదని సిట్ అధికారులు చెప్పారు. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావడం లేదా అని సిట్‌ను అడిగా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు. తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా.

## కేటీఆర్ తీరు హాస్యాస్పదం

**మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది**

**కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి : మహేశ్ గౌడ్**



**హైదరాబాద్, జనవరి 23:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ తనపై వ్యక్తిగత హననం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే విచారణ జరుగుతోందని.. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకునేవాళ్లమని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంపై కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించినట్లే అని పీసీసీ చీఫ్ తెలిపారు. కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వ్యాఖ్యానించారు. 'బట్ట కాల్చి మీద వేసి పారిపోతామంటే కుదరదు. అలీ బాబా 420 దొంగల మాదిరి కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసింది. స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్ బీఆర్ఎస్' అని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆగిపోకుండా 'ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం' అంటూ కేటీఆర్ రాగాలు తీస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని, తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే సమాధానం లేదని మహేశ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైందని, దీన్ని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని మహేశ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ హయంలో కేవలం మూడు నెలల్లో 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయిందని వెల్లడించారు.




ఎన్నాళ్లకెన్నాళ్లకు.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ (37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 నాటౌట్ ఏడాదిన్నర తర్వాత తన సహజశైలిలో చెలరేగగా, వన్?డౌన్ బ్యాటర్ ఇషాన్‌కిషన్ (32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 76) మెరుపు బ్యాటింగ్‌తో సత్తా చాటుకున్నాడు. దీంతో శుక్రవారం న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత్? 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే సిరి??సలో 2-0తో ఆధిక్యంలో నిలవగా, మూడో మ్యాచ్? ఆదివారం గువాహటిలో జరుగుతుంది.

**అటు సూర్య.. ఇటు ఇషాన్?**

**తుఫాన్ ఇన్నింగ్స్‌తో అదుర్స్**

## రెండో టీ20లో

# టీమిండియా జయకేతనం

### అర్ధశతకంతో రెచ్చిపోయిన సూర్య, ఇషాన్..

**రాయ్‌పూర్:** పొట్టి ప్రపంచకప్‌లోపే భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(82 నాటౌట్) ఫామ్ అందుకున్నాడు. టీ20ల్లో తానొక సంచలనమని చాటుతూ రాయ్‌పూర్‌లో న్యూజిలాండ్ బౌలర్లకు తన విధ్వంసాన్ని కళ్లకు కట్టాడు. టీమిండియాపై రికార్డు స్కోర్ కొట్టి విజయంపై ధీమాగా ఉన్న కివీస్ ఆశల్ని ఆవిరి చేస్తూ అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. ఇషాన్ కిషన్(76) మెరుపు హాఫ్ సెంచరీతో గట్టి పునాది వేయగా.. సూర్య, శివం దూబే(36 నాటౌట్) జోడీ కివీస్ బౌలర్లపై పిడుగల్లే విరుచుకుపడింది. దూబే భారీ సిక్సర్లతో బెంబేలెత్తించగా.. మిస్టర్ 360 తన క్లాస్ ఆటతో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఫలితంగా వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా.. 2-0తో ఆధిక్యంలో దూసుకెళ్లింది.పొట్టి ఫార్మాట్‌లో భారత జట్టు జోరుకు న్యూజిలాండ్‌కు రెండో ఓటమి తప్పలేదు. 206 పరుగులతో టీమిండియా ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది కివీస్. 6 పరుగులకే ఓపెనర్లు సంజూ శాంసన్(6) అభిషేక్ శర్మ(0)లు పెవిలియన్ చేరినా.. ఇషాన్ కిషన్(76) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి, స్టాండ్స్‌కు పంపిన ఈ చిచ్చరపిడుగు 21 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు.మరో ఎండ్‌లో సూర్య కుమార్ యాదవ్( 82 నాటౌట్) సైతం పెట్రేగిపోయాడు. 9వ ఓవర్లో 4, 4, 4, 4, 6, 2తో 24 రన్స్ పిండుకున్నాడు. ఏడాది తర్వాత మునపటి సూర్యను తలపించిన అతడు 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇషాన్ ఔటయ్యాక శివం దూబే(36 నాటౌట్) ఉప్పెనలా కివీస్ స్పిన్నర్లను హడలెత్తించాడు. సోధీ ఓవర్లో అతడు ఏకంగా 100 మీటర్ల సిక్సర్‌తో చెలరేగాడు. ఈ జోడీ విధ్వంసానికి 16.2 ఓవర్లలోనే టీమిండియా మ్యాచ్‌ను ముగించి సిరీస్‌లో 2-0తో ముందంజలో ఉంది.తొలి టీ20లో కంగుతిన్న న్యూజిలాండ్‌కు రాయ్‌పూర్‌లో ఓపెనర్లు డెవాన్ కాన్వే(19), టిమ్ సీఫర్ట్(24)లు శుభారంభమిచ్చారు. అర్ష్‌దీప్ సింగ్ ఓవర్లో మూడు ఫోర్లు, సిక్సర్‌తో 18 రన్స్ పిండుకున్నాడు కాన్వే. హర్షిత్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగాడు సీఫర్ట్. వీరిద్దరి జోరుతో ఓవర్‌కు పది చొప్పున రన్స్ రాగా నాలుగో ఓవర్లోనే స్కోర్ 40 దాటింది. ఈ ద్వయాన్ని రానా విడదీశాడు. కాసేపటికే వరుణ్ ఓవర్లో భారీ షాట్ ఆడాలనుకున్న సీఫర్ట్ .. చేతికి చిక్కాడు. కానీ, రచిన్ రవీంద్ర(44) ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడి గ్లెన్ ఫిలిప్స్ (19)తో కలిసి 25 బంతుల్లోనే 50 రన్స్ జోడించారు.డేంజరస్ ఫిలిప్స్‌ను కుల్దీప్ వెనక్కి పంపగా.. వన్డేల్లో దంచసిన డారిల్ మిచెల్(18)ను శివం దూబే డగౌట్ చేర్చడంతో స్కోర్ వేగం తగ్గింది. అర్ధ శతకానికి చేరువైన రవీంద్రను .. చాప్‌మన్ ఔటయ్యాక కెప్టెన్ శాంట్నర్(47 నాటౌట్) ధనాధన్ ఆటతో దడపుట్టించాడు. డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగిన కివీస్ సారథి.. జకరీ ఫౌల్క్స్(15 నాటౌట్)తో కలిసి 19 బంతుల్లోనే 47 రన్స్ జోడించాడు. దాంతో.. భారత్‌పై టీ20ల్లో న్యూజిలాండ్ రికార్డు స్కోర్ చేసింది. ఇది వరకూ 2017లో నమోదు చేసిన 196/2 అత్యధికంగా ఉండేది.








# పోషకాహారం నిత్యం తీసుకోవాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ**

**వాస్తవం : సిరిసిల్ల**



టీబీ పేషెంట్లు కచ్చితంగా నిత్యం పోషకాహారం తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..... టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. అలాగే మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి నెలా రూ. వెయ్యి సహాయం అందిస్తున్నారని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో కలిపి మొత్తం 353 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత, ఐఎంఏ అధ్యక్షురాలు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



# కన్నారంలో రోడ్డు భద్రతపై అవగాహన

**కార్యక్రమంలో పాల్గొన్న వేలేరు ఎస్సై అజ్మీర సురేష్**



**అక్కన్నపేట : వాస్తవం**

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో ఎస్సై సురేష్ రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపరాదు ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నే రవీందర్, ఉపసర్పంచ్ బుచ్చమ్మ, కార్యదర్శి రవీందర్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా వసంత పంచమి



**వాస్తవం:రామగిరి**

రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్,బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్‌లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్న 65 మంది విద్యార్థులలో డ్రా పద్ధతిన ఒక్కరిని ఎంపిక చేసిన ఐ.హన్సశ్రీ (సబ్బితం)కి ఒక సంవత్సరం పాటు ఉచిత విద్య అందిస్తామని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల.శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి నడవడికతో మెలగాలి

**ప్రసన్నలక్ష్మి**

**వాస్తవం: కుత్బుల్లాపూర్ టౌన్**



భాగ్యరధి డిగ్రీ కళాశాలలో శుక్రవారం “డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్-ఫ్రీ ఫ్యూచర్” అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా యూనివర్సిటీ లెవెల్ అండ్ గెస్ట్ ఫాకల్టీగా పని చేస్తున్న ప్రసన్న లక్ష్మీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న దుర్వ్యసన సంస్కృతి, అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉందని స్పష్టం చేశారు. మన దేశానికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం నేటి యువతేనని, వారు సరైన మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. శాంతితో పాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవడం ద్వారానే ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, అదే విజయానికి తొలి మెట్టు అని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## దుబ్బాక కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**దుబ్బాక : వాస్తవం:**

సిద్దిపేట కోర్టు ఆవరణలో గురువారం రోజున కుంచెం అశోక్ న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా, దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ న్యాయవాదిపై జరిపిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకుని, మరెవరు వేరే న్యాయవాదులపై దాడికి పూనుకోకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ న్యాయవాది చిటుకుల అశోక్, నాగరాజు,భాస్కర్ రెడ్డి, బైండ్ల చంద్రయ్య, జెడ ఉపేందర్, కూరపాటి సంతోష్, యుగేందర్, శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి, జ్ఞానేశ్వర్, రామకృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జిగా తాటికాయల వివేకానంద



**వాస్తవం : వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందినదిన తాటికాయల వివేకానందను తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జి గా నియమించి. నియామక పత్రము ను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య స్వయంగా అందజేసారు.వివేకానంద గతంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉప అధ్యక్షుడుగా, కార్యదర్శిగా, జిల్లా కన్వీనర్ గా పని చేశారు. వరంగల్ జిల్లా లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ను బలోపేతం చేయాలనే ప్రధాన లక్ష్యంగా వివేకానందను వరంగల్ జిల్లా ఇంచార్జిగా నియమించనైనది.ఈ కార్యక్రమంలో జెంగిలి భాస్కర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్, వర్ధన్నపేట మండల నాయకులు తుల్లా అనిల్ మరుపట్ల రమేష్ బోయిని రవి కుమార్ పాల్గొన్నారు.

**వసంత పంచమి సందర్భంగా**

## రమేష్ గౌడ్‌కు ఘన సన్మానం



**వాస్తవం : జైపూర్ :** వసంత పంచమి పూజ పురస్కరించుకొని జైపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడైన రమేష్ గౌడ్‌కు ఘన సన్మానం నిర్వహించారు. అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల రమేష్ గౌడ్ నియమితులైన సందర్భంగా శుక్రవారం జైపూర్ ప్రెస్ క్లబ్‌లో ఈ సన్మాన కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ గౌడ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.రమేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. తనకు సన్మానం చేసిన జైపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు,దుర్గ ప్రసాద్, నరేష్, సాయిబాబా,రాము,సుభాష్, భీమరాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# వసంత పంచమి సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**వాస్తవం : మాడుగులపల్లి:**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో మాడుగులపల్లి మండలం చిరుమర్తి అంగన్వాడి సెంటర్ లో సిడిపిఓ ఆదేశానుసారం వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాన్ని సూపర్వైజర్ జె నాగమణి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిరుమర్తి గ్రామ సర్పంచ్ కూరెళ్ళ నాగమణి వెంకట చారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సూపర్వైజర్ నాగమణి సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆట పాటల ద్వారా అక్షరాలు కథలు పాటలు నేర్పిస్తారని ఎల్కేజీ యూకేజీ పాఠాలు చెపుతారని తల్లులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి అంగన్వాడి సెంటర్ కు 1,116 రూపాయలు విరాళంగా అందజేశారు. నక్క లావణ్య విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్స్ సత్యనారాయణ, శివాని,శ్రీకాంత్, ఎస్.కె షైరానా బేగం,కొండ ఎల్లమ్మ,నామ జానకమ్మ, అంగన్వాడి టీచర్స్ జ్యోతి,రుద్రమ్మ, వెంకటమ్మ, ఆయాలు ప్రేమలత,నిర్మల ఆశలు కోటమ్మ,సరిత పాల్గొన్నారు.




# బిట్స్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**వాస్తవం : భూపాలపల్లి**



స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ .రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వేడుకలలో పాల్గొన్నారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస చారి ఆధ్వర్యంలో సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అలాగే 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వేదమంత్రాల సాక్షిగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని స్థానిక ప్రిన్సిపాల్ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ మాట్లాడుతూ ఈ పర్వదినాన విద్యార్థులకు అంత శుభం కలగాలని మంచి లక్ష్యాలను ఎంచుకొని దానికనుగుణంగా పాటుపడాలని తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఈ పర్వదినాన నూతన అడ్మిషన్ల ప్రారంభించామని తెలియజేశారు. విద్యార్థులను చైర్మన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడు బాధ్యత

**అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్**


**వాస్తవం : అంతర్గాం:**




పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం తాహాశీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థుల చేత జాతీయ ఓటర్ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తా వద్ద ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం వారి హక్కు అని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు మన ఆయుధం, ఓటు హక్కు వినియోగించుకోవడం మన హక్కు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ప్రతిజ్ఞ చేయించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీ ల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఎ. సుమలత, గిరిధవార్లు సదెంక శ్రీమాన్, సర్వేర్ లలిత,ఎం పి ఎస్ ఒ మల్లెపెల్లి శైలజ, ఆపరేటర్ పులి సతీష్,జి.వేణు,జి పి ఒ, జి పి ఒ జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ స్వామి,వివిధ గ్రామాల జి పి ఒ లు న్యాతారి వినోద, బి. పుష్పలత, పి. రాజకుమార్,ఎన్. శ్రీనివాస్, కె. పోచం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శోభ, పాఠశాల అధ్యాపకులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ట్రై సైకిళ్ల పంపిణీ



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం దేశాయి పల్లె గ్రామంలో పలువురు దివ్యంగులకు ట్రై సైకిళ్ళు అందజేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపధ్యక్షుడు మునిగేలా రాజు.మొదటగా మంజూరైనా రెండు ట్రై సైకిళ్ళను దేశాయ్ పల్లె గ్రామంలో అందజేశారు.సారంపల్లి గ్రామమానికి మంజూరైనా ఒక ట్రై సైకిల్‌ను శనివారం అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం అధ్యక్షులు గుగిళ్ళ భారత్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎడ్ల తిరుపతి,దేశాయిపల్లె గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు రాజిరెడ్డి, బాలరాజు,లింగారెడ్డి,దేవయ్య,కంకణాల తిరుపతి, శ్రీనివాస్, బి,బాబు,నాగరాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి




**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వడుకలు జరిగాయి పాఠశాల్లో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, సెక్రెటరీ కుమార స్వామి, ప్రధానోపాధ్యాయులు మల్లేశం నిజామోద్దీన్ పాల్గొని పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను శుక్రవారం గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పాలకవర్గ సభ్యుల తో కలిసి వారి స్వంత ఖర్చులతో డ్రెస్‌లను కొని పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ బొచ్చు మల్లేశం తెలిపారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారంతో కలిసి కట్టుగా గ్రామ అభివృద్ధిలో కూడా భాగస్వాములమై గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయురాలు రజిత,ఉపసర్పంచ్ మూలె మహేందర్,వార్డు సభ్యులు గుంటుక అనిల్,న్యాత రాజవ్వ-రాజయ్య,గంగిపెల్లి రేణుక-రాజయ్య,బొజ్జ దేవయ్య,చిర్రం గంగజల-అజయ్,దప్పుల శ్రీకాంత్ ,కట్కూరి వినయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు మెరుపుల రాజేందర్,నశీదెళ్ల భూమరాజు,ఇల్లందు లిశీబాద్రి,శ్రీకాంత్, గంగుల బాలయ్య,బొజ్జ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం సర్పంచ్‌లు బాధ్యతగా వ్యవహరించాలి

**జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు**

**వాస్తవం: జైపూర్**

గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలి దశలో 101 మందికి 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో చెన్నూర్, జైపూర్, హాజీపూర్, లక్షెట్టిపేట, భీమారం, మందమర్రి మండలాలకు చెందిన సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, మాస్టర్ ట్రైనర్, కొమ్మర సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు, వేదాల శ్రీనివాస్, బుగ్గరాం శ్రీనివాస్, సతీష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,



మాస్టర్ ట్రైనర్లు అనిల్ కుమార్, వెంకటేష్, మహేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేందర్, పంచాయతీ కార్యదర్శులు సుమన్, నరేందర్, నాగరాజు, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది వెంకటేష్, ప్రజ్ఞ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి

**వాస్తవం : సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని అశోక్ నగర్ లోని సెలెస్టియల్ హై స్కూల్లో కరస్పాండెంట్ బుర్ర రాధా-కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు.ముందుగా వేదిక పైన శ్రీ సరస్వతి దేవి చిత్రపటాన్ని అలంకరణ చేసి, శ్రీ సరస్వతీ విగ్రహానికి అభిషేకాలు చేసి, హోమగుండం ఏర్పరిచి హోమాన్ని చేశారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సుమారు 12 మంది విద్యార్థులను అక్షరాభ్యాసం చేయించి అడ్మిషన్ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధా-కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...వసంత పంచమి విశిష్టపై శ్రీ సరస్వతీదేవిని మాఘపంచమినాడు శ్రీ పంచమి పేరిట ఆరాధిస్తారన్నారు. సర్వ విద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్న పెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారన్నారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ దేవీ యే మూలం కనుక ఈ తల్లిని నృత్యకేళీవిలాసాలతో స్తుతిస్తారన్నారు.అక్షరాభ్యాసం లేదా విద్యారంభం లేదా అక్షరారంభం అనేది ఒక సాంప్రదాయమైన కార్యక్రమం ఆచారం అని అన్నారు.ఈ కార్యక్రమం జరిపిన నాటి నుండి పిల్లలు అక్షరాలు దిద్దడం ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమాన్ని సాధారణంగా ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పంచమి నాడు వచ్చేవసంతపంచమి నాడు జరుపుకుంటారు. ఈ పూజా కార్యక్రమంలో పిల్లలకు విద్యాదీక్ష ఇవ్వబడుతుంది, తద్వారా పిల్లవాడు అధికారిక విద్యను పొందేందుకు సిద్ధంగా తయారవుతాడన్నారు.ఈ ఆచారంతో శ్రీ సరస్వతీ దేవి పూజ చేస్తారన్నారు. కావున విద్యార్థులు అందరు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులతో ఉన్నత విద్యలు చదువు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. భవిష్యత్తులో భావి భారత పౌరులై దేశానికి సమాజానికి సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, తదితరులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**పోరెడ్డి ధర్మారెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ఉప్పరపల్లి బాంబే కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను రాజేంద్రనగర్ బిఆర?స్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం బాంబే కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులతో తాగునీటి సమస్యపై చర్చించారు. గత రెండు మూడు సంవత్సరాల నుండి తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానికులు సూచించారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో సమస్య మరింత తీవ్రమవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే జలమండలి జీఎం ను స్థానికులతో కలిసి సమస్యను పరిష్కరించాలని కోరామని ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురిబాబు, ఉదయ్ కిరణ్ రెడ్డి, యాదగిరి, అరవింద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మొండికేసిన బీఆర్ఎస్ నాయకులు

**వాస్తవం :ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కేటీ రామారావు విచారణకు హాజరవుతున్న సందర్భంగా, మండల నాయకుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో హైదరాబాదుకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట కోఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పందిర్ల పరశరా ములు సహా పలువురు కార్యకర్తలు హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి మద్దతుగా వెళ్లారు.

